RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 63 పేజీలు - 08 శుక్రవారం 30 జనవరి 2026

## చైన్ స్నాచింగ్‌లపై అవాస్తవ ప్రచారాలు

**- సోషల్ మీడియా పుకార్లపై కమిషన్ సజ్జన్నార్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** బంగారం రేట్లు పెరగడంతో చైన్ స్నాచింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్‌లో మకాం వేశాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నమ్మవద్దని అదంతా ఉత్తిదే అని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇలాంటి ప్రచారాలు రావడంపై ఆయన స్పందించారు. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ఇలాంటివి నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. దయచేసి సోషల్ మీడియాలో వచ్చే ధ్రువీకరించని వార్తలను, భయపెట్టే పోస్టులను ఫార్వార్డ్ చేయకండి. భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితం. శాంతిభద్రతల పరిరక్షణలో మాకు సహకరించండి. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయండి. నిశ్చింతగా ఉండండి. మీ భద్రతే మా బాధ్యతని పేర్కొన్నారు.

## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

- ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ
- రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించదని వ్యాఖ్య



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 29:** పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్దే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తామూ మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని మిగతా2లో...

## అజిత్ పవార్‌కు కన్నీటి వీడ్కోలు..

**- ముగిసిన అంత్యక్రియలు**






## వనం వీడి.. జనంలోకి సమ్మక్క..

**- గౌరవంగా గాల్లోకి ఎస్పీ కాల్పులు..!**

**తొలి అక్షరం/మేడారం,జనవరి 29:** ఆసియాలోనే పెద్దదైన మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆదివాసీలు దేవతామూర్తిగా కొలిచే సమ్మక్క గద్దెపై కొలు వుదీరింది. శుక్రవారం చిలుకల గుట్ట వద్ద పూజలు చేసిన పూజారులు మేడారానికి సమ్మక్కకు తీసుకొచ్చారు. తల్లికి గౌరవ సూచకంగా ములుగు ఎస్పీ సుధీర్ రామ్‌నాథ కేకన్ గాల్లోకి కాల్పులు జరిపారు.రెండేళ్లకోసారి జరిగే మిగతా2లో...

## జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

**పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే**

**ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 29:** దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది.గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం మిగతా2లో...



## ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

**- కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 29:** కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగి న కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. మిగతా2లో...

## అదృష్టంతో విజయం వరించదు

- కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం
- గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం
- హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సిఎం రేవంత్




## మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా

- దేశంలోనే అతి పెద్ద గిరిజనుల పండగ
- కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం
- కిషన్‌రెడ్డితో కలసి గద్దెల వద్ద మంత్రుల ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/మేడారం,జనవరి 29:** మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి మిగతా2లో...

## నేటి విచారణకు రాలేను

- మున్సిపల్ ఎన్నికలతో బిజీగా ఉన్నా...
- ఇకముందు విచారణకు సహకరిస్తా
- నోటీసులను ఎర్రవల్లికి పంపించండి
- విచారణ కూడా ఇక్కడే చేపట్టాలి
- సిట్ నోటీసులకు కెసిఆర్ సమాధానం



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29 :** సిట్ నోటీసులపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు స్పందించారు. ఈ మేరకు గురువారం సిట్ అధికారులకు ఆయన లేఖ రాశారు. నేటి విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో కేసీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. ఆ లేఖలో కేసీఆర్ ఇంకా ఏమన్నారంటే.. మిగతా2లో...

## మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు భూమి అప్పగింత

- చరిత్రలో నిలిచిపోయే రోజ అన్న డిప్యూటి సిఎం
- ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్ పోర్టులను త్వరితగతన పూర్తి చేయాలి
- బేగంపేట సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




## వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంలో సిట్

**- కెసిఆర్‌కు నోటీసులపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** జరిగిన వాస్తవాలు తెలుసుకోవడానికి సిట్ ఎవరికైనా నోటీసులు ఇవ్వొచ్చని స్పష్టం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేశారు. సిట్ సంపూర్ణ విచారణ జరిగితేనే తెలుస్తుందని.. నిజాలు బయటకు వస్తాయని తెలిపారు. వాస్తవాలు వెలుగులోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు మిగతా2లో...

# జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగు తోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశం ఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది.అమెరికా సుంకాల భారం ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసిందని ఆర్థిక సర్వే తేల్చింది. సుంకాల విధింపు తరువాత జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గినా వాస్తవంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాగత మార్పులు, విధానపరమైన నిర్ణయాల కారణంగా సుంకాల భారాన్ని భారత్ తట్టుకోగలిగిందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అ÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్ తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బ్జడెట్‌కు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ.. దేశ జీడీపీ 6.8-7.2 శాతంగా ఉండొచ్చు. గతేడాదితో పోలిస్తే అంచనాలను పెంచింది. 2025-2026కు జీడీపీ అంచనాలను 7.4 శాతం నుంచి తగ్గించింది. ఇటీవల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4? వృద్ధి రేటు నమోదుకావొచ్చని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.8శాతం. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో అది 4.4 శాతంగా ఉంటుందని సర్వే అంచనా వేసింది. అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ.. 2026-2027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవు తుందని అంచనా వేసింది.వికసిత్ భారత్‌ను సాధించడంలో వ్యవసాయ రంగం కీలకపాత్ర పోషిస్తుంది. దేశీయంగా తయారీ, ఎగుమతులు ఎలక్ట్రానిక్ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నాయి. ఇందులో మొబైల్ తయారీ కీలకం. పదేళ్లలో ఉత్పత్తి విలువ 30 రెట్లు పెరిగి.. రూ.18వేల కోట్ల నుంచి రూ.5.45 లక్షల కోట్లకు చేరింది. డిజిటల్ సేవల విషయంలో గ్రామాలు, పట్టణాల మధ్య అంతరం తగ్గుతోంది. ఇటీవల భారత్-ఈయూ మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ గురించి ప్రస్తావించింది.

# మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు భూమి అప్పగింత

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన భూమిని సేకరించి గురువారం కేంద్ర విమానయాన శాఖకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన 300 ఎకరాల భూమిని కేంద్ర వైమానిక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. మామునూరు తరహాలోనే ఆదిలాబాద్, కొత్తగూడెం పట్టణాల్లో ఏర్పాటు చేయదలచిన ఎయిర్‌పోర్ట్ ల నిర్మాణం పనిని వేగవంతం చేయాలని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తి కేంద్రంలో వైమానిక శాఖ మంత్రిగా ఉండడం అభినందనీయమని వారు తెలంగాణ రాష్ట్ర అవసరాలను గుర్తిస్తూ సహకారం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2007లోనే ఎయిర్‌పోర్ట్ అథారిటీతో మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టించుకోక పోవడంతో వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ఆలస్యమైందని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని టూ టైర్ సిటీలు అయినా కొత్తగూడెం ఆదిలాబాద్ లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే రామ్మోహన్ నాయుడును రాష్ట్ర క్యాబినెట్ మొత్తం కోరగా వారు సానుకూలంగా స్పందించి ముందుకు వెళ్లడం శుభసూచకం అని తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ 1930లో నిజాం కాలంలోనే పనులు మొదలుపెట్టారని ఇది ఆనాడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ భూ సేకరణకు 300 కోట్లు అవసరమని గుర్తించి వాటిని వెంటనే విడుదల చేసి వడివడిగా అడుగులు వేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.

# అదృష్టంతో విజయం వరించదు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 29:** విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేధస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

# మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు,డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద 1 లక్ష కోట్లు పీఎం జన్-మన్ యోజన కింద 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. భగవాన్ బిర్సా ముండా వంటి గిరిజన వీరుల త్యాగాలను దేశం గౌరవిస్తోందని అన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ జాతర గిరిజన ప్రజల అతిపెద్ద పండుగ. నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు ఇక్కడికి వస్తారని తెలిపారు. జాతర ఏర్పాట్లలో భాగస్వాములైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, బొగత జలపాతం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి 80 కోట్లు, రామప్ప దేవాలయ అభివృద్ధికి 140 కోట్లు, ఈ ఏడాది జాతర నిర్వహణకు 3.70 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క-సారక్క పేరుతో 890 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించు కుంటామని వెల్లడించారు. లక్షలాది మంది వచ్చే ఈ మహాజాతరలో భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# పకడ్బందీగా కొనసాగుతున్న మేడారం మహా జాతర

- అవసరమైన వారికి వైద్య సహాయం అందేలా ఏర్పాట్లు
- జాతరను నిరంతరం పర్యవేక్షిస్తున్న ప్రభుత్వం
- అధికారులతో మంత్రి పొంగులేటి ఆరా




**తొలి అక్షరం/మేడారం,జనవరి 29:** తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర పకడ్బందీగా కొనసాగుతున్నది. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లను గురువారం ఉదయం బైక్ ల పై జిల్లా కలెక్టర్ దివాకర ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. మేడారం జంపన్న వాగు వద్ద భక్తుల స్నానాలకు గల ఏర్పాట్లను, పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యం స్వయంగా తిరిగి పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే మహా జాతరలో తప్పిపోయిన వ్యక్తులను తిరిగి వారి కుటుంబానికి చేర్చే దిశగా తప్పిపోయిన వ్యక్తుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా పారిశుధ్య చర్యలు కట్టుదిట్టంగా నిర్వహించడం జరుగుతున్నది. జాతరలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిన ప్రభుత్వం ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తుందని అన్నారు. మేడారం పరిసరాలతో పాటు భక్తుల దర్శనానికి వెళ్లే అన్ని సెక్టార్లలో పరిశుభ్రత పాటించడం జరుగుతున్నది, అమ్మవారి గద్దెల వద్ద శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగింది, అధికారుల నిరంతర పర్యవేక్షిస్తూ గద్దెల వద్ద బెల్లం, భక్తులు సమర్పించే మొక్కలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పర్యటనలు మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఽాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్ధిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ధి పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

# అజిత్ పవార్‌కు కన్నీటి వీడ్కోలు.. ముగిసిన అంత్యక్రియలు

**తొలి అక్షరం/మహారాష్ట్ర ,జనవరి 29:** బారామతిలో విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఇవాళ ఉదయం బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా , నితిన్ గడ్కరీ , మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిండే, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితర రాజకీయ ప్రముఖులు ఈ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.అజిత్ పవార్‌ను కడసారి చూసేందుకు ఆయన వర్గం ఎన్సీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున మైదానానికి వచ్చి అధినేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. కాగా బుధవారం ఉదయం బారామతి విమానాశ్రయం సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం పాలయ్యారు. విమానం రన్‌వేపై దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది.దాంతో అజిత్ పవార్‌తోపాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పవార్‌కు భార్య సునేత్ర పవార్, ఇద్దరు కుమారులు పార్థ్, జే ఉన్నారు.

# వనం వీడి.. జనంలోకి సమ్మక్క..

(మొదటి పేజీ తరువాయి)

మేడారం జాతరలో సమ్మక్క రాకతో భక్తజనం పులకించిపోయింది. నిన్న(బుధవారం) సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు గద్దెలపై చేరుకున్నారు. సమ్మక్క రాక సందర్భంగా శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. భక్తులు ఎదురుకోళ్లతో స్వాగతం పలుకగా.. డోలు, వాయిద్యాల నడుమ కోలాహలంగా గద్దెనెక్కింది సమ్మక్క. సమ్మక్క తల్లి కూడా రావడంతో భక్తజనం ఆమెను దర్శించుకొని, ఆశీర్వాదాలు తీసుకునేందుకు పోటీపడుతున్నారు.

# ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి విచారణకు రాలేను

(మొదటి పేజీ తరువాయి)

'మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో బిజీగా ఉన్నాను. నామినేషన్ల దాఖలుకు రేపే ఆఖరి రోజు. పలువురు అభ్యర్థులకు బీఫాంలు ఇవ్వాల్సి ఉంది. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు.సిట్ అధికారులు గురువారం తనకు నోటీసులు జారీ చేయడంపై కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు నందినగర్‌లోని నివాసంలో అందుబాటులో ఉండాలని వారు కోరారు. అయితే.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారమే ఆఖరు తేదీ కావడంతో.. అభ్యర్థులను ఖరారు చేయడంతో తాను బిజీగా ఉన్నానని విచారణను మరోరోజు జరపాల్సిందిగా కేసీఆర్ పోలీసులకు తెలిపారు. జూబ్లిహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరికి శుక్రవారం తాను హాజరు కాలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ రెండు పేజీల లేఖ రాశారు. సెక్షన్ 160 సీఆర్పీసీ ప్రకారం మరో రోజున తనను ఎర్రవల్లిలోని నివాసంలో విచారించాలి. అంతేకాదు ఈ సెక్షన్‌లోని నిబంధనల మేరకు నాకు మీరు ముందస్తు నోటీసులు పంపించి ఆ తర్వాతే విచారించాలి. మరో విషయం 65 ఏళ్లు పైబడిన పురుషులను వారు విచారణ కోసం పోలీస్ స్టేషన్ వెళ్లనవసరం లేదు. పోలీసులే వారి ఇంటివద్దకు వెళ్లి విచారణ చేపట్టాలి. ఇకపై నాకు పంపాల్సిన నోటీసులను నేను నివసిస్తున్న ప్రాంతానికి అంటే.. ఎర్రవల్లికే పంపాలి. మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా, బాధ్యతగల పౌరుడిగా సిట్ విచారణకు పూర్తిగా సహకరిస్తాను అని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

# వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంలో సిట్

(మొదటి పేజీ తరువాయి)

సిట్ నోటీసులపై ఆయన స్పందించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. ఆనాడు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదని ఆయన చెప్పారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలు లేకుండా అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎవరు భాగస్వాములో తేలాల్సి ఉందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో పారదర్శక విచారణ జరగాలని కోరారు మహేశ్ కుమార్. 500కు పైగా ఫోన్ నంబర్లను ట్యాపింగ్ చేశారనే సమాచారం ఉందని చెప్పుకొచ్చారు.

## వికలాంగులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోని ముందుకు వెళ్ళాలి: ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య

● ఎన్‌పిఆర్‌డి క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా పిలుపు



తొలి అక్షరం/రామన్నపేట జనవరి 29: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ఎన్ పి ఆర్ డి తెలంగాణ రాష్ట్ర కమిటీ ముద్రించిన 2026 క్యాలెండర్ ను ఎమ్మెల్యే విప్ బిర్లా ఐలయ్య ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ జిల్లా లోని అందరు వికలాంగులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకొని ముందుకు సాగాలని జిల్లా లోని వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని వారు ఈ సందర్భంగా తెలియజేయజేయడం జరిగింది. అదేవిదంగా వికలాంగుల హక్కుల సాధన కోసం ఎన్.పి ఆర్ డి చేస్తున్న కృషి అభినందన నియమని వారు కొని యాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం పేందర్ జిల్లా కోశాధికారి కొత్త లలిత జిల్లా నాయకులు పాల విజయకుమార్ జాంగిర్ రాజు హరి తదితరు పాల్గొన్నారు

## స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ



తొలి అక్షరం/రామన్నపేట జనవరి 29:రామన్నపేట మండలం పల్లివాడ మాజీ సర్పంచ్ కంకణాల. నరసింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కంకణాల రంజిత్ రెడ్డి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1,50,000తో స్టేజి నిర్మాణం కోసం ముందుకు రావడం మంచి విషయమని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలకు వేదిక ఉపయోగపడుతుందని గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ హర్షం వ్యక్తం చేసినారు. బుధవారం రోజున స్టేజి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ శంకుస్థాపన చేసినారు . అనంతరం సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ కంకణాల రంజిత్ రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఒక చక్కని వేదిక నిర్మాణానికి ముందుకు రావడం చాలా అభినందనీయ విషయమనిగ్రామ అభివృద్ధి తో పాటు విద్యాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. సుధారాణి ఉపాధ్యాయులు రఘురామారెడ్డి మేడి. మధు కాన్సిరాం వెంకట్రాంరెడ్డి జయశ్రీ లలిత నాయకులు ఒకటో వార్డ్ మెంబర్ దండిగా పాండు మాజీ ఉపసర్పంచ్ బెల్లి నరసింహ దండిగా నాగరాజు విజయ్ ఆరోరి లక్ష్మయ్య దండిగా లక్ష్మయ్య దండిగా ఉపేందర్ బెల్లి.ఆది తదితరులు పాల్గొన్నారు

## ఉచిత గ్యాస్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు..

● బీజేపీ జిల్లేడు చౌదరిగూడెం మండల అధ్యక్షుడు ఎదిర రాజు



తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 29: ప్రధానమంత్రి ఉజ్వల యోజనలో భాగంగా ఉచితంగా అందించాల్సిన గ్యాస్ సిలిండర్ ఇవ్వడానికి ఇబ్బందులు సృష్టిస్తే సహించేది లేదని బిజెపి జిల్లేడు చౌదరిగూడెం మండల అధ్యక్షుడు ఎదిర రాజు అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలోని భవాని ఏజెన్సీ ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు వినియోగదారులను ఇబ్బందులకు గురి చేసే ఆందోళన చేపడుతామని అన్నారు. ఇదివరకే ఉచిత గ్యాస్ కనెక్షన్ల వారికి వివిధ పరికరాల పేరిట 1500 రూపాయలు అంటగట్టేందుకు ప్రయత్నిస్తే వెంటనే ప్రశ్నించి డబ్బులు తీసుకోవద్దని సూచించినట్లు తెలిపారు. వందల అప్లికేషన్లు వచ్చిన సందర్భంలో నిర్వాహకులు వెంటవెంటనే ఆన్లైన్ చేసి అర్హులందరికీ సిలిండర్లు అందించాలని లేకుంటే వినియోగదారుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## గెలుపు గుర్రాల వేట.. అభ్యర్థుల ఎంపికల్లో నేతలు బిజీ బిజీ




తొలి అక్షరం/ఖమ్మం జనవరి 30: ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు గుర్రాల వేటలో ప్రధాన పార్టీలు బిజీబిజీగా మారాయి. పక్కాగా గెలిచే అభ్యర్థుల కోసం వెతుకుతున్నాయి. అంతేకాకుండా చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థుల కోసం వెతుకులాట ప్రారంభించారు. నామినేషన్ల స్వీకరణకు గడువు 30వ తేదీతో ముగియనుండగా ఆయా పార్టీలు తమ అభ్యర్థులతో నామినేషన్ వేయించేందుకు సంసిద్ధమవుతున్నాయి. జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర, మంత్రి పొంగులేటి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికలు జరగనుండడంతో మధిర, ఏదులాపురం మున్సిపాలిటీలపై అందరి దృష్టి నెలకొంది. ఏదులాపురం మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ 25 మంది అభ్యర్థులను ప్రకటించింది. జనరల్ స్థానంలో పోటీ చేసేందుకు అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో తర్జనభజన పడుతున్నారు. ముఖ్యంగా నామినేషన్ల దాఖలకు రెండు రోజులే గడువు ఉండటంతో ఎంపిక విషయమై ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు

## రైతులకు ఆధునిక సాగుపై అవగాహన కల్పించిన బాయర్ కంపెనీ

● బాయర్ ఆధ్వర్యంలో రైతు సదస్సు; అధిక దిగుబడులే లక్ష్యం



తొలి అక్షరం/మాడుగులపల్లి/ జనవరి:29: రైతులు సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే అధిక దిగుబడులు సాధించవచ్చని బాయర్ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. మాడుగులపల్లి మండలం గల పూసలపాడ్, గజలపురం, గౌండ్లగూడెం, కంబాలపల్లి గ్రామాలలో రైతులకు గురువారం బాయిర్ కంపెనీ ఆధ్వర్యంలో సాంకేతిక రైతులకు వ్యవసాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు విత్తన ఎంపికలో జాగ్రత్తలు వహించాలని సూచించారు. ముఖ్యంగా పంటకు ఆరంభంలోనే తెగుళ్లు సోకకుండా విత్తన శుద్ధి ప్రాముఖ్యతను వివరించారు. చీడపీడల నివారణకు బాయర్ కంపెనీ అందిస్తున్న నూతన పురుగు మందులు, వాటిని వాడాల్సిన విధానంపై రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. అధిక దిగుబడి: తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చర్చించారు. రైతులు అడిగిన పలు సందేహాలను కంపెనీ నిపుణులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాయార్ కంపెనీకి సంబంధించిన సిబ్బంది సిఏ యం నారాయణరెడ్డి, సేల్స్ ఆఫీసర్ హేమంత్, సూపర్వైజర్ పరంగి రాములు రైతులు పాల్గొన్నారు.

## కళాకారులకు మాట నిలబెట్టిన షాద్‌నగర్ ఎమ్మెల్యే..

● కళాక్షేత్రానికి రూ.4.38 కోట్లు

● అర్థాంతర పనులకు మోక్షం.. మూడు నెలల్లో పూర్తి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● కళాకారుల అవసరాలకు నిరంతరం అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ





తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 29: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కళాకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, అర్థాంతరంగా ఆగిపోయిన కళాక్షేత్ర నిర్మాణానికి రూ. 4.38 కోట్ల నిధులు మంజూరు చేయించారు. గత ప్రభుత్వ హయాంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొదలైన ఈ ప్రాజెక్ట్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు తో సమన్వయం చేసి నిధులు మంజూరు చేయించారు. కళాకారులు ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మరో మూడు నెలల్లో కళాక్షేత్రాన్ని పూర్తి చేసి వారి చేతుల్లో అప్పగిస్తానని హామీ. కళాకారుల అవసరాలకు నిరంతరం అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సంస్కారభారతి, సాహితీ కళాభారతి, కేపీ మ్యూజిక్, శ్రీవాణి సాంస్కృతిక సంస్థ, రంగక్షేత్రం, కళాజ్యోతి, శివ డాన్స్ అకాడమీ, వెంకటేశ్వర సంగీత నృత్య అకాడమీ తదితర సంస్థల నుంచి టీవీ రంగయ్య, హరీష్ కుమార్ శర్మ, కె.పి, కన్నా, శ్రీనివాస్ రెడ్డి, జేయస్వీ శివప్రసాద్, వడ్ల రమేష్, రవీందర్ శివ, ప్రవీణ్ తబలా, ప్రేమ్ రాజ్, రంజు ప్రవీణ, సింగారం శ్రీనివాస్, విజయ రెడ్డి, రాఘవేందర్, గోపాల్ రెడ్డి, కోనేటి రాజు, రంగనాథం పెనుకొండ కృష్ణ, పరంధాములు గౌడ్, యాదగిరి ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధానగర్‌లో క్త్రెరా బ్యూటీ సెంటర్ ప్రారంభం

● హోల్‌సేల్ ధరలకే సౌందర్య సాధనాలు ● నిర్వాహకులు మేనక,అరుణ్



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి29: మేడ్చల్ జిల్లా ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధానగర్ 40 ఫీట్ల రోడ్డులో క్త్రెరా బ్యూటీ సెంటర్ రెండో బ్రాంచ్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నటి గీతా సింగ్, జబర్దస్త్ ఫేమ్ చిట్టిబాబు, యాంకర్ సోనీ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మేనక, అరుణ్ మాట్లాడుతూ..క్త్రెరా బ్యూటీ సెంటర్ రెండో బ్రాంచ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ స్టోర్‌లో హెయిర్,స్కిన్, మేకప్‌కు సంబంధించిన అన్ని రకాల అంతర్జాతీయ బ్రాండెడ్ వస్తువులు లభిస్తాయని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను హోల్‌సేల్ ధరలకే అందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానికులతో పాటు ఇతరుల కోసం ఆన్‌లైన్ డెలివరీ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని వివరించారు. అనంతరం అతిథులు గీతా సింగ్, చిట్టిబాబు మాట్లాడుతూ..ఒకే చోట అన్ని రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ లభించడం ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరమని ఉంటుందని తెలిపారు. నిర్వాహకులు మరిన్ని బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## నర్సరీ పరిశీలన





తొలి అక్షరం/రామన్నపేట జనవరి 29: కొత్తగూడెం గ్రామ నందు నర్సరీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ రాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు అయన వెంట ఎంపీవో రావుఫ్ అలీ, పంచాయతీ కార్యదర్శి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## కంభంపాటి, శ్రీనివాస్ గౌడ్... సుర్వి, హరిబాబు గౌడ్‌ను సన్మానిస్తున్న గౌడ యువజన సంఘం నాయకులు





తొలి అక్షరం/రామన్నపేట జనవరి 29: నీర్నేముల గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గెలుపు పొందిన పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్ అదేవిధంగా రామన్నపేట వార్డు నెంబర్ గెలుపు పొందిన సుర్వి హరిబాబు గౌడ్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు సుర్వి, సత్యం గౌడ్, సుర్వి మల్లేష్ గౌడ్ , సుర్వి లింగ స్వామి గౌడ్,సుర్వి రమేష్ గౌడ్,సుర్వి సురేష్ గౌడ్, సుర్వి సతీష్ గౌడ్, సుర్వి నరేష్ గౌడ్,సుర్వి నవీన్ గౌడ్ , సుర్వి రాకేష్ గౌడ్ ,సుర్వి నవీన్ గౌడ్, సుర్వి మచ్చగిరి గౌడ్ పాల్గొన్నారు.

## సర్పంచ్ గర్ధాస్ విక్రమ్‌ని సన్మానించిన పూర్వవిద్యార్థులు



తొలి అక్షరం/రామన్నపేట జనవరి 29:

రామన్నపేట మండలం ఇంద్రపాలనగరంలో1977-78 బ్యాచ్ కి చెందిన పూర్వవిద్యార్థి గర్ధాస్ దామోదర్ కుమారుడు గర్ధాస్ విక్రమ్ గ్రామసర్పంచ్ గా గెలిచిన ఆనందం లో మల్లం ఆగయ్య , మందడి విద్యాసాగర్ రెడ్డి ,రిటైర్డ్ ఉపాధ్యాయులు శివగల్ల నర్సింహా ,రిటైర్డ్ ఉపాధ్యాయులు పాద చంద్రశేఖర్ , అమినొద్దిన్ నల్ల గోపాల్ ,గర్ధాస్(చింతకింది) దామోదర్ సన్మానం చేసి అభినందనలు తెలియచేశారు.

## టీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల

- కంచర్ల భూపాల్ రెడ్డి మాజీ శాసనసభ్యులు నల్గొండ



తొలి అక్షరం/రామన్నపేట జనవరి 29: నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో... పట్టణంలోని 5 వ డివిజన్ కు చెందిన,పున్న రాజేశ్వరి వెంకన్న, నల్లగొండ అశోక్, వనపర్తి రాము, చామల వంశీకృష్ణ,చిలుకూరు ప్రసాద్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. కంచర్ల వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, పట్టణ పార్టీఅధ్యక్షులు భువనగిరి దేవేందర్, జమాల్ ఖాద్రి, కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఆర్థిక సహాయం





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 29:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని మధ్భగవద్గీత మందిర 28వ వార్షిక బ్రహోత్సవముల సందర్భంగా గీతామందిర అధ్యక్షులు మంచుకొండ సోమయ్య కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గీతామందిర వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి భక్తులను ఉద్దేశించి మాట్లాడి వార్షికోత్సవం సందర్భంగా తన వంతుగా 6,116(ఆరు వేల నూట పదహారు రూపాయలు) ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో లిగార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు






**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 29:** దంతాలపల్లి మండలం తూర్పు తండా నుండి బిఆర్ఎస్ పార్టీలో నూకల గౌతమ్ రెడ్డి ఓలాద్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో గుగులోతు రవీందర్ నాయక్ సురేష్ నాయక్ . రమేష్. లచ్చిరాం. రవీందర్. శంకర్. మహేష్. భాస్కర్. హరీష్. శంకర్. విజయ్. సుమన్. మదన్. డోర్నకల్ టిఆర్ఎస్ మాజీఎమ్మెల్యే రెడ్యానాయక్ గారిఆధ్వర్యంలో చేరారు

## మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- **జిల్లాలో ఆరు మున్సిపాలిటీల్లో 24 గంటల కంట్రోల్ రూములు: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 29:** ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా అధికారుల సమన్వయంతో జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఎన్నికలకు సంబంధించిన సమాచారం, అలాగే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు ఈ కంట్రోల్ రూములు 24 గంటల పాటు పనిచేస్తాయని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు 2026కు సంబంధించి ఫిర్యాదుల కోసం జిల్లా ప్రజలు క్రింది నెంబర్లను సంప్రదించాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కంట్రోల్ రూమ్ నెంబర్లు...ఆమన్ గల్... 9032305567చేవెళ్ళ 9493321468ఇబ్రహీంపట్నం 9032123653మొయినాబాద్ 7661097839షాద్ నగర్ 9182403236శంకర్ పల్లి 7386755646.

# ప్రభుత్వ ఉద్యోగులారా.. బీ అలర్ట్!

- **ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే ఉద్యోగం ఊడినట్లే!**
- **ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు**
- **ప్రచార ఫోటోలో ఒక్క ఫోటో దొరికిన ఇంతే సంగతులు.**



**తొలి అక్షరం/ఖమ్మం జనవరి 30:** మున్సిపల్ ఎన్నికల ప్రచారం రెండు రోజుల్లో జోరందుకొంటుంది. ఈ సమయంలో, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల సభల్లో, ప్రచారాల్లో పాల్గొంటున్నారా? వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ఫలానా పార్టీకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారా? అయితే, తస్మాత్ జాగ్రత్త! మీ ఉద్యోగం ప్రమాదంలో పడినట్లే! పుర పోరు నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టి ఎస్ ఈ సి) ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే, వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది.

# భూభారతి, మీసేవ పెండెన్సీలు వెంటనే క్లియర్ చేయాలి

- **జిల్లేడు చౌదరిగూడ తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ కె. చంద్రా రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 29:** జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి గురువారం జిల్లేడు చౌదరిగూడ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కొనసాగుతున్న వివిధ రెవెన్యూ వ్యవహారాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లేడు చౌదరిగూడ మండలానికి సంబంధించిన భూభారతి పెండెన్సీ కేసులను తక్షణమే క్లియర్ చేయాలని ,అలాగే మీసేవ సేవలలో ూూూ గడువు దాటిన పెండింగ్ దరఖాస్తులు,ఎఫ్ లైన్ పిటిషన్లను వేగవంతంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, నిర్ణీత గడువులో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని,అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో జీపీఎస్‌ల పాత్ర అత్యంత కీలకమని,ఎలాంటి పెండెన్సీ లేకుండా ప్రభుత్వ భూములను రక్షించే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని తహశీల్దారుకు సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, వారికి కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖపై ప్రజలకు విశ్వాసం కలిగేలా పనిచేయాలని అదనపు కలెక్టర్ కె. చంద్రా రెడ్డి సూచించారు.

# శంకరన్నది మాటిస్తే మరిచేరకం కాదు

- **కమ్మదనం గ్రామాభివృద్ధికి కట్టుబడిన నాయకుడు**
- **అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే పై కమ్మదనం గ్రామస్తుల ప్రశంసలు**





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి29:** మాట ఇచ్చి మరచిపోయే వ్యక్తులున్న నేటి రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే తపన, పట్టుదల, వ్యక్తిత్వం ఉన్న నాయకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని ఆయనకు ఎవరు సాటిరారని కమ్మదనం గ్రామస్తులు ఎమ్మెల్యే పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా గ్రామంలోని మురుగు నీరు చెరువుకు వెళ్లే కాలువ రోడ్డుకు ఆనుకొని ఉండటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తరువాత గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలసి తమ సమస్య విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారం కోసం రూ. 20 లక్షల నిధులను మంజూరు చేయించారు. అనాడు ఇచ్చిన హామీ మేరకు తాజాగా డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం పట్ల గ్రామస్తులు, కమ్మదనం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవగిరి నవీన్, కోగూర్ అమర్నాథ్ రెడ్డి, చించేటి శేఖర్, ఒకటో వార్డు సభ్యులు చెన్నయ్య, కారుకొండ నర్సింలు, కంటే కొమురయ్య, గూడెం మాధవరెడ్డి, శివగల రాజేందర్, ఇప్పలపల్లి కిష్టయ్య, పి. లక్ష్మయ్య, బర్ల శీను, కారుకొండ రవి, కారుకొండ సత్యనారాయణ, దేవగిరి రాఘవేందర్, దేవగిరి రాజు, ఎండి అబ్దుల్ సాయి, యాదయ్యలు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జగదీశ్వర్, గ్రామ సర్పంచ్ గోధుల లతా కిరణ్, కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ జగన్ పలువురు వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్వేషణ ఎస్ 90 దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 29:** షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్వేషణ ఎస్ 90 తెలుగు దినపత్రిక షాద్ నగర్ రిపోర్టర్ ఎం.డి రియాజ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అన్వేషణ ఎస్ 90 తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తమ అక్షరాలతో సమాజాన్ని సరైన మార్గంలో నడిపే జర్నలిస్టులే నిజమైన జనసారథులని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటం నుంచి నేటిదాకా సమాజాన్ని ముందుకు నడిపించడంలో పత్రికలు పోషిస్తున్న పాత్ర అనిర్వచనియమని అన్నారు తెలంగాణ ఉద్యమంలోనూ పత్రికలు తమ భాగస్వామ్యాన్ని అందించాలని పేర్కొన్నారు పాత్రికేయులు నిజాయితీగా వార్తలు రాసినప్పుడే సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వారు అభిప్రాయపడ్డారు నాయకులు ఎన్ని పనులు చేసిన వాటిని దృష్టికి తెచ్చేది జర్నలిస్టులు రాసే వార్తలు మాత్రమేనని అన్నారు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా పక్షాన నడుచుకుంటూ నిత్యం వారి శ్రేయసుకు కృషి చేస్తారని అన్నారు అందుకే పత్రికలు అయిన జర్నలిస్టులు అయిన తనకు అమితమైన అభిమానం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు ఇందులో భాగంగా అన్వేషణ ఎస్ 90 దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను షాద్ నగర్ రిపోర్టర్ ఎండి. రియాజ్ షాద్ నగర్ డిసిపి శిరీష కు అందించారు. షాద్ నగర్ డిసిపి శిరీష మాట్లాడుతూ ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడంలో అన్వేషణ ా 90 తెలుగు దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు సమాజంలో న్యాయం, భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు ప్రజలకు సత్యనిష్ఠమైన సమాచారం అందిస్తూ చట్టబద్ధమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతున్నందుకు అన్వేషణ ఎస్ 90 తెలుగు దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక రిపోర్టర్ ఎం డి. షకీల్ అహ్మద్, కేశంపేట్ సి ఐ తదితరులు పాల్గొన్నారు.

# పనులు ఇస్తా గ్రామాన్ని అభివృద్ధి చెయ్

- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్‌కు ఎమ్మెల్యే భరోసా**



**తొలి అక్షరం/కొత్తూర్,జనవరి 29:** పనులు ఇస్తా పెంజర్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెయ్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్ నగర్ ఎమ్మెల్యే నివాసంలో కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి వైద్య ఆరోగ్యశాఖ భవనం,పశు వైద్యశాల, డ్రైనేజీలు,సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి వివరించారు. పనులిస్తా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,యూత్ కాంగ్రెస్ యూత్ సెక్రెటరీ మామిడి ప్రవీణ్ రెడ్డి,దేశాల రమేష్,వార్డ్ సభ్యులు కమ్మరి వేదాంత చారి,ఎస్.కె అర్బాన్,కె.మైబూజి,మద్దుల శాంత కుమార్,దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ చాలా ముఖ్యం: సర్పంచ్ వినోద విజయ్

**తొలి అక్షరం/కొడకండ్ల జనవరి 29:** గ్రామంలో వ్యవసాయ భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీ తప్పకుండా చేపించుకోవాలని సర్పంచ్ వినోద విజయ్ అన్నారు. నేడు కొడకండ్ల మండలం రేగుల తండా గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ విస్తరణ అధికారి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఎలాగో వ్యవసాయ భూమి గల రైతు కు ఫార్మర్ ఐడి రావడం జరుగుతుంది. ఈ ఫార్మర్ ఐడి ఉన్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పీఎం కిసాన్, పంట బీమా, సబ్సిడీ లు, ప్రభుత్వ పథకాలు, డి బి టి లాభాలు నేరుగా రైతుల ఖాతాలో పడటం జరుగుతుంది కావున తండావాసులు మీకు వ్యవసాయ భూమి ఎక్కడ ఉన్నా ఒకచోట ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకోవడం చాలా ముఖ్యం. ఈ యొక్క ఫార్మర్ రిజిస్ట్ని అందుబాటులో ఉన్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర అయిన లేదా మీ యొక్క సమీపంలోని మీసేవ దగ్గర్లో అయినా మీ యొక్క ఆధార్ కార్డు తో ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, మహిళా సంఘాల సి ఎ గుగులోతు వెంకన్న, గ్రామ వార్డు సభ్యులు, రైతులు పాల్గొనడం జరిగింది.



# గ్రామీణ పాఠశాల నుంచి జాతీయ పురస్కారం వరకూ అక్షర యోధుడి ప్రస్థానం

### విమర్శల మధ్య నుంచి ప్రశంసల శిఖరాలకు చేరిన ప్రజా జర్నలిస్టు దిర్శనం శంకర్

### జాతీయ సమైక్యత ఉత్తమ పురస్కారం అందుకున్న దిర్శనం శంకర్

### నిరాశలో ఉన్నవారికి "నేటి మాట" ధైర్యం



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 29:** గ్రామీణ విద్య నుంచి జాతీయ గుర్తింపు వరకూ సాగే ప్రయాణంలో అనేక మలుపులు, అనుభవాలు, పోరాటాలు ఉంటాయి.అటువంటి ప్రయాణమే దిర్శనం శంకర్ జీవితం.రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1 నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన శంకర్, ఆ తర్వాత షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని విశ్వభారతి జూనియర్ కళాశాలలో 20082012 మధ్య ఇంటర్మీడియట్ పూర్తి చేశారు.చిన్ననాటి నుంచే తెలుగు భాషపై సహజమైన పట్టు, భావ వ్యక్తీకరణలో నైపుణ్యం ఆయనకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచాయి. పరిస్థితులు అనుకూలించకపోవడంతో అంతటితోనే పై చదువులకు ముగింపు పలికాడు.విద్య అనంతరం మొబైల్ టెక్నీషియన్ రంగంలోకి అడుగుపెట్టిన శంకర్, తనకు ఉన్న పరిజ్ఞానాన్ని తన వరకే పరిమితం చేయలేదు.ఇతరులకు నేర్పాలనే తపనతో 39 మందికి మొబైల్ రిపేరింగ్ శిక్షణ అందించి, స్వయం ఉపాధి దిశగా నడిపించారు.యువత స్వశక్తితో ఎదగాలన్న సందేశానికి ఆయన జీవితం సాక్ష్యంగా నిలిచింది.అయితే విద్యపై ఉన్న అపారమైన మక్కువ ఆయనను కొత్త దారిలోకి నడిపించింది. 2018 లో జర్నలిజం రంగంలోకి ప్రవేశించిన శంకర్‌కు మొదట్లో ఆశించిన స్థాయిలో ఆదరణ లభించలేదు.దీన్ని నిరాశగా కాకుండా, తనలో ఉన్న లోపాన్ని గుర్తించి అవకాశంగా మలుచుకున్నారు.అప్పటి నుంచే విద్యార్థుల సమస్యలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగారు.కేవలం వార్తలకే పరిమితం కాకుండా రచనలు, పాటల ద్వారా తన అంతర్లీన ప్రతిభను వెలికితీశారు."నేటి మాట" శీర్షికతో నిరాశ, నిస్పృహలో కూరుకుపోయిన వారిలో ఆశా కిరణాలు నింపేలా రచనలు చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. అక్షరాలను ఆయుధంగా మలుచుకొని సమాజాన్ని మేల్కొలిపే ప్రయత్నం ఆయన జర్నలిజం తత్వం.**దేశ స్థితిగతులు తెలుసుకోవాలంటే పత్రికలను చూస్తే అర్థమవుతుంది** సమాజానికి బలమైన సందేశం ఇవ్వాలంటే జర్నలిజమే సరైన మార్గం అని గ్రహించి ఈ రంగంలోకి అడుగుపెట్టిన శంకర్, కేవలం మిత పరిజ్ఞానం సరిపోదని గ్రహించి, విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవడంపై దృష్టి సారించారు. సమాజ సమస్యలపై లోతైన అధ్యయనం చేస్తూ ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపాలనే సంకల్పంతో తన జర్నీని మరింత బలపరిచారు.విశ్లేషణాత్మక, విమర్శనాత్మక కథనాలను సమాంతరంగా కొనసాగించిన ఆయన ప్రయాణంలో మొదట విమర్శించినవారే కాలక్రమేణా "శభాష్" అని ప్రశంసించే స్థాయికి చేరారు. ఆ క్రమంలో ఆయన ప్రత్యేక కథనాలు, రచనలు యువ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వాహకుల దృష్టిని ఆకర్షించాయి. సంస్థ 23వ వార్షికోత్సవం, రిపబ్లిక్ డే సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య కాలానిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రతిభను గుర్తించి "జాతీయ సమైక్యత ఉత్తమ పురస్కారం "అవార్డును తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభ స్పీకర్ మధుసూదనాచారి, కేంద్ర మాజీ మంత్రి వర్యులు వేణుగోపాల చారి చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు.భవిష్యత్తులో మరిన్ని అక్షరాలతో సంచలనాత్మక కథనాలు సృష్టించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.సమస్యలు చుట్టుముట్టిన చోట పరిష్కార మార్గం చూపాలన్నదే నా తపన అని స్పష్టీకరణ చేశారు.మధ్యతరగతి కుటుంబంలో తల్లిదండ్రులు నరసింహా, యశోదలకు చిన్న కుమారుడిగా జన్మించిన దిర్శనం శంకర్, తన జీవితం ద్వారా ఒక విషయం స్పష్టంగా నిరూపిస్తున్నారు.నిజాయితీ,నిబద్ధత, నిరంతర కృషితో అక్షరాలు కూడా సమాజాన్ని మార్చగలవని నిరూపించగలరు.

## షాద్ నగర్‌లో విస్తృత కార్డన్ సెర్చ్ ఆపరేషన్...

- సరైన పత్రాలు లేని 35 బైకులు సీజ్
- పలు కేసులు నమోదు






**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 29:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీ ప్రాంతంలో ఏసీపీ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఏసీపీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ... ప్రజల్లో శాంతి భద్రత బావం పెంపొందించడంతో పాటు ఎన్నికల నేపథ్యంలో అదేవిధంగా ముందస్తు శాంతిభద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. తనికీల్లో భాగంగా సరైన పత్రాలు లేని 35 బైకులను సీజ్ చేసినట్లు వారిపై కేసులు నమోదు చేసినట్లు, మరో 2 ఎక్సయిజ్ కేసులు, ఒక గుట్కా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని అనుమానాస్పద స్థితిలో ఉన్న వ్యక్తులు గాని తారసపడినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. తనికీల్లో సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# మొగిలిగిద్దను మండలం చేయాలి: ఉప ముఖ్యమంత్రికి గుట్ట ప్రశాంత్ విజ్ఞప్తి



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 29:** రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద గ్రామాన్ని తక్షణమే నూతన మండలంగా ప్రకటించాలని బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు గుట్ట ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు (30-01-2026) మొగిలిగిద్ద గ్రామంలో జరగనున్న బహిరంగ సభకు హాజరవుతున్న గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా ఆయన బహిరంగ విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం హయాంలో మొగిలిగిద్దను మండలం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదని ఆయన గుర్తు చేశారు. అలాగే, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా గతంలో మొగిలిగిద్దను మండలం చేయాలని కోరుతూ నిరసనలు, ధర్నాలు చేపట్టిన చరిత్ర ఉందని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నందున అప్పటి హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.మొగిలిగిద్ద ప్రాంత ప్రజలు ఏళ్ల తరబడి మండలం కోసం ఎదురుచూస్తున్నారని గుట్ట ప్రశాంత్ తెలిపారు. మండలంగా ప్రకటిస్తే వేలాది మంది ప్రజలకు పరిపాలనా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, దూర ప్రాంతాలకు వెళ్లే అవస్థలు తీరుతాయని పేర్కొన్నారు.తెలంగాణ చరిత్ర గలిగిన మొగిలిగిద్ద గ్రామం విద్యావంతులు, మేధావులు ఎక్కువగా ఉన్న ప్రాంతమని చెప్పారు. ఎన్నో ఉద్యమాలు, సంఘటిత పోరాటాలు జరిగినప్పటికీ రాజకీయ హామీల వల్ల మండలం ఏర్పాటు ఆలస్యమైందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మండలం కావాలంటూ నిరసనలు చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిందని ఆరోపించారు.అన్ని విధాలా అర్హతలు, అనుకూల పరిస్థితులు ఉన్న మొగిలిగిద్దను నూతన మండలంగా ప్రకటించాలని గ్రామస్తులు కోరుతున్నారని, అదే డిమాండ్‌ను బి.ఆర్.ఎస్ పార్టీ యువ నేతగా తాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానని గుట్ట ప్రశాంత్ తెలిపారు. మొగిలిగిద్దను మండలంగా ప్రకటించడం ద్వారా ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ఆయన అన్నారు.

# బడికి దూరమైన పిల్లలకు మళ్లీ చదువు దారి

### కల్వకుర్తి ఇంద్రనగర్‌లో రీ-అడ్మిషన్లుడ అధికారుల చొరవకు ప్రశంసల వెల్లువ

### కల్వకుర్తి ఇంద్రనగర్‌లో బడి మానిన పిల్లలు తిరిగి పాఠశాల!.. ఎంఈఓ శంకర్ నాయక్, సతీష్ కుమార్ కౌన్సిలింగ్





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 29:** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీలో నివాసం ఉంటూ వివిధ కారణాలతో బడి మానివేసిన బడి బయట పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, సామాజికవేత్తలు సమన్వయంతో ముందడుగు వేశారు. ఈ క్రమంలో నాన్‌నాగర్‌కర్నూల్ జిల్లా అర్బన్ స్కూల్‌లో పలువురు విద్యార్థులకు తిరిగి రీ-అడ్మిషన్ చేయించి, పాఠశాలకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.ఇంద్రనగర్ కాలనీలో గుడిసెల్లో నివసిస్తూ చదువుకు దూరమైన పిల్లల పరిస్థితిని గమనించిన అధికారులు డీసీపీయూ నాగర్‌కర్నూల్ జిల్లా అధికారులను సంప్రదించి, వారి ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించారు. విద్యార్థులు మళ్లీ చదువులో చేరేలా అవగాహన కల్పించి, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థి తల్లి అభ్యర్థన మేరకు గౌరవ కల్వకుర్తి మండల విద్యాధికారి (ఎంఈఓ) శంకర్ నాయక్ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిహెచ్‌ఎం బాలు సార్ విద్యార్థికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చి మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయుడు, సామాజికవేత్త మునగాల సతీష్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి పాఠశాలలో జాయిన్ చేయించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో నిర్వహించారు.విద్యార్థి తల్లి అంజమ్మకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వగా, తమ పిల్లలు చదువుతూనే భవిష్యత్తులో ముందుకు సాగుతారని ఆమె భావోద్వేగంతో తెలిపారు. అంజమ్మ ప్రస్తుతం స్థానిక మున్సిపాలిటీలో లేబర్ స్ట్రీట్ స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తన రెండవ కుమారుడు లక్ష్మీకాంత్ కూడా ఇదే పరిస్థితిలో ఉన్నాడని, అతడిని కూడా పాఠశాలలో చేర్పిస్తానని ఆమె హామీ ఇచ్చారు. స్పందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని తీసుకువస్తే అతని భవిష్యత్తుకు పూర్తి స్థాయిలో తోడ్పడతామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ... చదువే భవిష్యత్తుకు మార్గదర్శకమని, విద్య మాత్రమే జీవితానికి దిశానిర్దేశం చేసే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టి తమ లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.టిఆర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి మునగాల సతీష్ కుమార్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా ఇంకా ఎంతోమంది బడి బయట పిల్లలు (డ్రాప్ అవుట్ చిల్డ్రన్) ఉన్నారని, వారి వివరాలను సేకరించి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ దృష్టికి తీసుకువెళ్లి, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ తరపున కృషి చేస్తామని తెలిపారు. ఇది నాయకుడిగా కాకుండా, బాధ్యత కలిగిన భారతీయ పౌరుడిగా తన కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కలెక్టరేట్ ఉద్యోగి శ్రీశైలం కూడా పాల్గొన్నారు.

# రోలర్ స్కేటింగ్‌లో చెంగిచెర్ల సోదరుల బంగారు




### • దక్షిణాసియా పోటీల్లో ప్రతిభ టీమ్ ఇండియాకు రెండు స్వర్ణ పతకాలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),జనవరి29:** అంతర్జాతీయ క్రీడావేదికపై మేడ్చల్ జిల్లా చెంగిచెర్లకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు భారత జెండాను రెపరెపలాడించారు.నేపాల్ వేదికగా ఈనెల 23,24 తేదీల్లో నిర్వహించిన సౌత్ ఏషియన్ రోలర్ హ్యాండ్ బాల్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ లో ఇషాంత్ తేజ్, విశ్వాంక్ తేజ్ అద్భుత ప్రదర్శన కనబర్చి టీమ్ ఇండియాకు గోల్డ్ మెడల్స్ సాధించిపెట్టారు. **కెప్టెన్‌గా నడిపించి పతకం ముద్దాడి** అండర్-9 విభాగంలో టీమ్ ఇండియా కెప్టెన్‌గా వ్యవహరించిన ఇషాంత్ తేజ్ తన జట్టును ముందుండి నడిపించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అలాగే అండర్-14 విభాగంలో విశ్వాంక్ తేజ్ తనదైన శైలిలో రాణించి మరో బంగారు పతకాన్ని సాధించాడు. ఇప్పటికే జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలలో అనేక పతకాలు సాధించిన ఈ సోదరులు, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో మెరవడంతో వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. **శిక్షకుడి కృషి ప్రభుత్వ ప్రోత్సాహంపై ఆశ** కోచ్ సయ్యద్ ముక్తార్ తమపై ఉంచిన నమ్మకాన్ని తమ కుమారులు నిలబెట్టారని తండ్రి రాములు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వం నుండి తగిన సహకారం అందితే, వీరు మరిన్ని అంతర్జాతీయ వేదికలపై దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకువస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. **తెలంగాణ బిడ్డలుగా గర్విస్తున్నాం:** భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ సాధించడం చాలా గర్వంగా ఉంది. మా కోచ్ ముక్తార్ ఇచ్చిన శిక్షణే మా విజయానికి కారణం. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించడమే మా లక్ష్యం. ఇషాంత్ తేజ్, విశ్వాంక్ తేజ్ (బంగారు పతక విజేతలు)



# తెలంగాణలో పట్టణ పోరుకు రంగం సిద్ధం !

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగ. సవాళ్లు, ప్రతి సవాళ్లతో కాలం గడిపేయవచ్చు. అనుయాయులను గెలిపించుకునేందుకు ఆరాటపడం తప్ప మరోటి ఉండదు. మొన్నటికి మొన్న తెలంగాణలో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ముగిసింది. ఇప్పుడు మున్సిపల ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో హడావిడి జోరందుకుంది. పార్టీ పరంగానే ఎన్నికలు జరగనున్న కారణంగా అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే మున్సిపాలిటీల్లో పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో పట్టణాలు, గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా మున్సిపల్ పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. బుధవారం నుంచి నామినేషన్ల ఘట్టం మొదలయ్యింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మొత్తంగా పంచాయితీ తరవాత ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగా ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. షెడ్యూల్ విడుదలతో పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని పట్టణాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో అభ్యర్థులు తలమునకల య్యారు. సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గ చూపుతారు. పురపోరులో పాల్గొనదల్చిన అభ్యర్థులు ఇప్పటికే భారీగా ఖర్చు పెట్టారు. ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇదిలా ఉంటే పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ గుర్తింపు ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించు కునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి




చేపట్టబోతున్నారు. పట్టణాలు, వార్డుల్లో మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుం దనే బాధ కూడా అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా పట్టణాల్లో హడావి డి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

# హెచ్-1బీ వీసాల దుర్వినియోగం


## • విచారణకు దిగిన టెక్సాస్

**న్యూయార్క్,జనవరి29:** హెచ్-1బీ వీసాల దుర్వినియోగం ఆరోపణలపై టెక్సాస్ చర్యలు చేపట్టింది. స్థానికంగా ఉన్న కొన్ని సంస్థలను లక్ష్యంగా చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ మేరకు టెక్సాస్ ఆఫీస్ ఆఫ్ అటార్నీ జనరల్ తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఉత్తర టెక్సాస్‌కు చెందిన మూడు సంస్థలకు సివిల్ ఇన్వెస్టిగేషన్ డిమాండ్స్ జారీ చేసినట్లు అటార్నీ జనరల్ కెన్ పాక్స్‌టన్ ఆ ప్రకటనలో వెల్లడించారు. దీంతో ఆ కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నియామక విధానాలకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ కంపెనీలు 'ఘోస్ట్' సంస్థలను సృష్టించి హెచ్-1బీ వీసాలను పొందేందుకు మోసపూరిత విధానాలను అనుసరించి ఉంటారని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. అయితే, ఆ కంపెనీలు ఏంటనే వివరాలను మాత్రం అటార్నీ జనరల్ కార్యాలయం వెల్లడించలేదు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగంపై పెద్దఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతోన్న వేళ.. టెక్సాస్ ఈ దర్యాప్తు చేపట్టడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించు




కుంది. ఇప్పటికే కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులను తక్షణం నిలిపివేయాలని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. హెచ్-1బీ వీసాల జారీ దుర్వినియోగం అవుతోందని, స్థానిక ఉద్యోగాలు అమెరికన్ కార్మికులకే చెందాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రెగ్ అబాట్ ప్రకటించారు. 2027 మే 31 వరకు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.

# చర్చలతోనే జల సమస్యల పరిష్కారం



తెలంగాణ ప్రభుత్వానికి ట్రైబ్యునల్--1 ప్రకారం, వారి కృష్ణా జలాల వాటా ఎంతో, ఇప్పుడు ట్రైబ్యునల్--2 ముందు వారి అవసరాలకు ఎన్ని జలాలు అవసరమో ఇంకా స్పష్టత కొరవడినట్టుగా గోచరిస్తోంది. పైగా గందరగోళం రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. తాజాగా వారి వాటా బచావత్ ట్రైబ్యునల్ వెలువరించిన తీర్పు ప్రకారం, 299 టీఎంసీ లకు అదనంగా, 490 టీఎంసీలు అంటున్నారు. 555 టీఎంసీలు అవసరమని ట్రైబ్యునల్--2 ముందు విన్నవించుకున్నట్టు చెబుతున్నారు. ఈ సంఖ్య ఏ విధంగా లెక్క కడితే వస్తుందో ఎవరూ చెప్పలేరు. తెలంగాణ ట్రైబ్యునల్--2 ముందు మొదటగా వారి అవసరాలు 599 టీఎంసీలు నికర వినియోగంగా చూపించారు. ప్రభుత్వం మారాక దీనిని 763 టీఎంసీలుగా మార్చారు. ట్రైబ్యునల్ ముందు తెలంగాణ తుదివాదనలు పూర్తయిపోయాయి. తమ తుది వాదనలు పూర్తయ్యాక కూడా వారి వాటాలపై స్పష్టత రాకపోవడం విడ్డూరమనిపించదా ఇంకా వేర్వేరు వ్యాఖ్యలు వినిపించవలసిన అవసరం ఏముందిన్యాయస్థానాలు తమ తీర్పులను అమలులో ఉన్న చట్టాల ఆధారంగా ఇస్తాయి. భావావేశాలు, మనోభావాలు, విశ్వాసాల ఆధారంగా పరిష్కరించవు. బచావత్ ట్రైబ్యునల్ నీటి వాటాలను ఏ ప్రాతిపదికన నిర్ణయించాలి అన్న అంశంపై విస్తృత అధ్యయనం చేసి వాటిని సుదీర్ఘంగా వివరించి తీర్పు చెప్పింది. మొట్టమొదటిగా విచారణ సమయానికి వినియోగంలో ఉన్న ప్రాజెక్టులకు ప్రథమ ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అప్పటికే ఆ ప్రాజెక్టుల వినియోగంలో ఉన్న ఆయకట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకోకపోతే ఆ ప్రాంతాల్లో స్థిరపడిన ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అవుతుందని అది సమంజసం కాదని చెప్పింది. ఈ కోవలోనే కృష్ణా డెల్టాకు సింహభాగంగా 181.2 టీఎంసీలు, కేసీ కెనాల్‌కు 39.9 టీఎంసీలు లభించాయి. 1970 నాటికి నాగార్జునసాగర్ నిర్మాణం కీలక దశకు చేరుకొని పాక్షికంగా అమలులోకి రావటంతో ఆ ప్రాజెక్టు అవసరాలకు 281 టీఎంసీలకు కూడా ప్రాధాన్యం ఇచ్చింది. ఇందులో తెలంగాణ వాటాగా 99 టీఎంసీలు ఉన్నాయి. తెలంగాణ నీటి అవసరాలను అప్పటి ఆంధ్రప్రదేశ్ సమర్థవంతంగా సమర్పించలేదన్న వాదన సమర్థనీయం కాదని ప్రస్తుత ట్రైబ్యునల్ 2016లో చెప్పింది. ఇది రాజకీయ ఆరోపణే కానీ, ఏ చట్టాన్ని అతిక్రమించినది కాదు. తెలంగాణ నాయకుల ఇప్పటి వాదనలలో, ప్రకటనలలో, వివరణలలో ఏ సందర్భంలోనూ ఫలానా చట్టంలోని ఫలానా సెక్షన్ ఉల్లంఘన జరిగినట్లు ఆధారాలు ఉటంకించటం లేదు. అన్నీ రాజకీయ ప్రేరేపణ ఆధారితాలే. అమలులోకి రాని ట్రైబ్యునల్--2, 2013లో చేసిన కేటాయింపులు కూడా మొత్తం వారికి స్వీయ సమర్పణ చేసుకుంటున్నారు. సెక్షన్--3, ప్రాతిపదికన విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వ లేఖను పేర్కొంటూ, దీని ప్రకారం బచావత్ తీర్మానించిన 811 టీఎంసీల కేటాయింపును రద్దుగా భావించాలని వాదిస్తోంది. అంటే బచావత్ తీర్పులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేటాయింపులు మాత్రం పాక్షికంగా రద్దు అని వాదన. ఒక కార్యనిర్వాహక ఆదేశం ఒక చట్టాన్ని ఒక రాష్ట్రానికి అనుకూలంగా ఇంకొక రాష్ట్రానికి విరుద్ధంగా, పాక్షికంగా రద్దు చేయటాన్ని ఏ న్యాయస్థానమైనా సమర్థిస్తుందా ఎటు చూసినా 2002 సవరణ చట్టంలోని నాలుగవ నిబంధన ప్రకారం గానీ, 2014 రాష్ట్ర విభజన చట్టం ప్రకారం గానీ బచావత్ కేటాయింపులు మారే అవకాశాలు లేనే లేవు. మరి తెలంగాణ నాయకులు ఊహిస్తున్నట్లుగా కేటాయింపులలో సమూల మార్పులు జరుగుతాయో లేదో వేచి చూడాలి. ఒకవేళ మార్పులు వాళ్ళు కోరుకుంటున్నట్లు జరగకపోతే తెలంగాణ ప్రజానీకానికి ఏమి వివరణ ఇచ్చుకుంటారు సుప్రీంకోర్టుకు వెళ్లి, అది నిలిపివేస్తాం అంటారేమో. ఇన్ని సంవత్సరాల తరువాత వెలువడిన తీర్పును సుప్రీంకోర్టు ఏకపక్షంగా నిలిపివేస్తుందా ఆ తీర్పు చట్టాలను అనుసరించి ఉన్నప్పుడు అడ్డు తగులుతుందాతెలంగాణ ఒక సంగతి ఉపేక్షిస్తోంది. 2014 విభజన చట్ట ప్రకారం గానీ, లేక సెక్షన్--3 పరంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశంగానీ సమీక్ష అంతా 811 టీఎంసీలకు సంబంధించినదే. ట్రైబ్యునల్--2, కేటాయింపులు కూడా ఇరు రాష్ట్రాల మధ్య పంపిణీ అనుమానాస్పదమే. ఎందుకంటే ఆ కేటాయింపులు ఇంకా చట్టరూపం దాల్చలేదు కాబట్టి. ఈ పరిస్థితులలో సమీక్ష 811 టీఎంసీలను దాటి ఉండబోనందున మిగులు జలాల ఆధారంగా చేపట్టిన షెడ్యూల్--11 ప్రాజెక్టులకు కేటాయింపుల గురించి ట్రైబ్యునల్ తమ తీర్పులో ప్రస్తావించకపోవచ్చు. అప్పుడు భారీ ఎత్తున ఖర్చుపెట్టి నిర్మిస్తున్న లేక నిర్మించిన ఆ ప్రాజెక్టుల పరిస్థితి అనిశ్చితికి దారితీస్తుందని మర్చిపోతున్నారు. బచావత్ తీర్పు అమలులో ఉన్నంత కాలం ప్రస్తుత పరిస్థితి కొనసాగుతుంది. ట్రైబ్యునల్--2 అమలులోకి వస్తే ఈ ప్రాజెక్టులు మనుగడ సాగించాలంటే గోదావరి జలాల మళ్లింపు తప్ప ప్రత్యామ్నాయం లేదు. ఈ కేటగిరీలో తెలంగాణ ప్రాజెక్టులకు సుమారు 207 టీఎంసీల నీరు కావాలి.

# గణ రాజ్యమా గణతంత్రమా..

భారత రాజ్యాంగం మన రిపబ్లిక్‌ను గణ రాజ్యంగా పేర్కొంది. భారత పౌరుల పాస్‌పోర్ట్‌లో కూడా గణరాజ్యం అనే ఉంటుంది. అయితే మన రిపబ్లిక్ డే (జనవరి 26)ను అధికారికంగా భారత గణతంత్ర దినోత్సవంగా పిలవడం ఆనవాయితీగా ఉంది. ఇదొక చిన్న వ్యత్యాసం మాత్రమేనని మీరు భావించవచ్చు. బహుశా, అజాగ్రత్త వల్ల సంభవించిన అనాలోచిత తప్పిదంగా మీరు ఉపేక్షిస్తుండవచ్చు. ఒక సూక్ష్మమైన తేడాగా మీరు పరిగణిస్తుండవచ్చు. మన ప్రజాస్వామ్య వర్తమానం, భవితవ్యం గురించి నేను హిందీలో రాసిన పుస్తకం శీర్షిక 'గణరాజ్య కా స్వధర్మ్'. ఆ శీర్షిక 'గణతంత్ర కా స్వధర్మ్'గా ఉండాలని ప్రచురణకర్త ప్రతిపాదించారు. అయితే నేను పెట్టిన శీర్షికను మార్చవద్దని గట్టిగా చెప్పినప్పుడు ఆయన అభిప్రాయాలు పైన ప్రస్తావితమయినట్టుగా ఉన్నాయని నాకు అర్థమయింది. ఇది చాలా చిన్న తేడాగా కనిపిస్తుండవచ్చు గానీ ఆ స్వల్ప భేదాన్ని లోతుగా శోధించవలసి ఉన్నది. ఎందుకంటే గణతంత్రం, గణరాజ్యం అనేవి రెండు విభిన్న భావనలు. ఆ రెండిటికీ ఆంగ్లంలో ఒకే ఒక్క పదం ఉన్నది. ఆ మాట 'రిపబ్లిక్'. బాగా సుపరిచితమైన, ఆధిపత్య భావన అయిన గణతంత్రం నుంచి గణరాజ్యం భావనను వేరు చేయవలసిన అవసరమున్నది. అలా వేరు చేసినప్పుడే గణరాజ్యం భావనలో ఉన్న విశిష్ట అర్థాలను విశదం చేసుకోగలుగుతాము. మరీ ముఖ్యంగా మన గణరాజ్యం భావన కోల్పోయిన ఆ అర్థాలను మనం తిరిగి సాధించుకోగలుగుతాము. తద్వారా ఇప్పుడు మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోగలుగుతాము. భారత గణ రాజ్యాన్ని సమున్నతం చేసుకునేందుకు ఇది అత్యవసరం.నేడు వాడుకలో ఉన్న ఈ రెండు పదాలలో ఒకటి తప్పు అని నేను సూచించడం లేదు. ఈ రోజుల్లోని నాయకుల వలే కాకుండా మన రాజ్యాంగ నిర్మాతలు, మన రిపబ్లిక్ తొలి సంరక్షకులు తాము ఉపయోగించే పదాల విషయంలో చాలా జాగ్రత్తగా, వివేచనాయుతంగా ఉండేవారు. జనవరి 26ను గణరాజ్య దినోత్సవంగా కాకుండా గణతంత్ర దినోత్సవంగా వారు పిలవడానికి సహేతుకమైన కారణాలు ఉండివుంటాయి. ఆ రెండు పదాలలో ఒకటి రెండో దాని కంటే మరింత ప్రామాణికమైనదని నేను చెప్పడం లేదు. నిజానికి గణతంత్రం, గణరాజ్యం అనే పదాలు ఇటీవలి కాలానివి (19 లేదా 20వ శతాబ్దానివి)అని సంస్కృత భాషా కోవిదులు చెబుతుంటారు. పురాతన భారతదేశంలో రిపబ్లిక్‌లను 'గణరాజ్య' లేదా 'గణతంత్ర' అని కాకుండా 'గణ' లేదా 'సంఘ' అని మాత్రమే పిలిచేవారు. ఈ పదాలకు చారిత్రక వాస్తవాలు అయిన ప్రాచీన భారత 'గణాల'కు మధ్య ఒక ప్రత్యక్ష సంబంధమున్నదని నేను వాదించడం లేదు. ఆ పురాతన రాజకీయ నిర్మాణాలను ఆధునిక ప్రజాస్వామిక గణ రాజ్యాలతో పోల్చవద్దని చరిత్రకారులు హెచ్చరిస్తున్నారు. బుద్ధుడి కాలంలోని వైశాలి, లిచ్ఛవీ గణ రాజ్యాలు వంశపారంపర్య కులీన పాలనా వ్యవస్థలే గానీ మనం అర్థం చేసుకునే ఆధునిక ప్రజాస్వామ్యాలు కానే కావు. చెప్పవచ్చినదేమిటంటే గణతంత్రం, గణరాజ్యం భావనల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించి, వాటి ప్రత్యేకతలను, అవి పురిగొల్పే భిన్న రాజకీయ సంభావ్యతలను అర్థం చేసుకుని, మన ప్రజాస్వామ్య వర్తమాన సమస్యలను అధిగమించేందుకు స్ఫూర్తి పొందాలి.



# ఓటమితో గుణపాఠం నేర్చుకున్నాం

● టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్



వైజాగ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో ౨20 మ్యాచ్‌లో భారత జట్టు 50 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. సొంత గడ్డపై భారత్‌కు ఇది రెండో అతిపెద్ద ఓటమిగా నమోదైంది. గతంలో దక్షిణాఫ్రికా చేతిలో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. సిరీస్‌ను ఇప్పటికే కైవసం చేసుకున్న భారత జట్టు, ఈ మ్యాచ్‌లో పలు ప్రయోగాలకు దిగింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పోస్ట్-మ్యాచ్ ఇంటర్వ్యూలో పేర్కొన్న ప్రకారం, జట్టు ఒక బ్యాట్స్‌మెన్‌ను తగ్గించుకుని, ప్రారంభంలో రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత 180-200 లక్ష్యాన్ని ఛేదించాలనే ఇలా చేశామని చెప్పాడు. మొదట బ్యాటింగ్‌లో అద్భుతాలు చేశాం. ఒకవేళ 180 లేదా 200 చేజ్ చేయాలనుకున్నప్పుడు రెండు లేదా మూడు వికెట్లు కోల్పోతే మిగిలిన బ్యాటర్లు ఎలా ముందుకు తీసుకెళ్తారన్నది ఆలోచించాం. ప్రపంచకప్ స్క్వాడ్‌లో ఉన్న ఆటగాళ్ల అందరికి ఛాన్స్ ఇవ్వాలనుకున్నాం. ఇట్స్ ఏ గుడ్ చాలెంజ్. మళ్లీ అవకాశం వస్తే ఈసారి చేజ్ చేస్తాం. గుణపాఠం నేర్చుకున్నాం' అని సూర్య అన్నాడు.న్యూజిలాండ్ 215 పరుగులు చేయగా, భారత్ ఛేదనలో 165 పరుగులకే ఆలౌట్ అయింది. శివమ్ దూబే 23 బంతుల్లో 65 పరుగులు చేసి అద్భుతమైన పోరాటం కనబరిచాడు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ రెండు వికెట్లు, కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీశారు. న్యూజిలాండ్ తరపున టిమ్ సైఫర్ట్, డెవాన్ కాన్వే బలమైన భాగస్వామ్యం నెలకొల్పగా, మిచెల్ సాంట్నర్ అద్భుతమైన బౌలింగ్ (3/26)తో రాణించాడు. ఈ ఓటమి టీ20 ప్రపంచ కప్ ముందు జట్టుకు కొన్ని పాఠాలను నేర్పింది.

# ఇషాన్ కిషన్ రీఎంట్రీ ఇవ్వనున్నాడా..?

● తిరువనంతపురం

## వేదికగా ఆఖరి టీ20



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాలతో జోరు కనబర్చిన టీమిండియాకు ఊహించని పరాజయం ఎదురైంది. వైజాగ్ వేదికగా జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. ఈ ఓటమితో టీమిండియా బలహీనతలు బయటపడ్డాయి. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 తిరువనంతపురం వేదికగా శనివారం జరగనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముందు టీమిండియా ఆడుతున్న ఆఖరి మ్యాచ్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సిరీస్‌లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్ తన హోమ్ టౌన్‌లో చెలరేగి ఫామ్ అందుకుంటాడా లేక వైఫల్యాన్ని కొనసాగిస్తాడా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.ఆఖరి టీ20లోనూ శ్రేయస్ అయ్యర్‌కు నిరాశే ఎదురు కానుంది. టీ20 ప్రపంచకప్ జట్టులో భాగంగా ఉన్న ఆటగాళ్లందర్నీ ఆడించాలనే ఉద్దేశంతోనే ఇతర ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడం లేదని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ క్రమంలోనే అయ్యర్ మరోసారి బెంచ్‌కే పరిమితం కానున్నాడు. నాలుగో టీ20కి దూరమైన ఇషాన్ కిషన్ రీఎంట్రీ ఇవ్వనున్నాడు.వరుసగా రెండు మ్యాచ్‌లు ఆడిన జస్‌ప్రీత్ బుమ్రాకు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా విశ్రాంతి ఇవ్వవచ్చు. ఒకవేళ అతన్ని కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణాపై వేటు పడుతుంది. నాలుగో టీ20లో రాణా ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. మరోసారి ఎక్స్‌ట్రా బౌలర్‌తో ఆడాలనుకుంటే మాత్రం ముగ్గురు పేసర్లు బరిలోకి దిగుతారు.వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడిన కుల్దీప్ యాదవ్‌కు ఆఖరి టీ20 నుంచి విశ్రాంతి కల్పించవచ్చు. అక్షర్ పటేల్ గాయంతో దూరమవడంతో జట్టులోకి వచ్చిన కుల్దీప్ యాదవ్ వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడాడు. గత రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న వరుణ్ చక్రవర్తి.. కుల్దీప్ యాదవ్ స్థానంలో బరిలోకి దిగుతాడు. రవి బిష్ణోయ్‌ను తప్పించాలనుకుంటే కుల్దీప్ యాదవ్ జట్టులో కొనసాగుతాడు. ఆఖరి మ్యాచ్‌కు కూడా అక్షర్ పటేల్ దూరం కానున్నాడు.రుసగా నాలుగు టీ20ల్లో విఫలమైన సంజూ శాంసన్‌కు తన హోమ్ గ్రౌండ్‌లో ఆఖరి అవకాశం ఇవ్వనున్నారు. ఈ మ్యాచ్‌లో రాణించకపోతే సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోవడం ఖాయం. మిగతా బ్యాటింగ్ కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. సంజూకు జతగా అభిషేక్ శర్మ ఆడనుండగా.. ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే మిడిలార్డర్‌లో ఆడనున్నారు. హార్దిక్ బ్యాట్ ఝులిపించాల్సిన అవసరం ఉంది.

# టెన్నిస్‌లో షేక్ హ్యాండ్ వివాదం!

టెన్నిస్ కోర్టులో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను తలపించేలా హై టెన్షన్ నెలకొంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సెమీఫైనల్ పోరులో క్రీడా స్ఫూర్తి కంటే రాజకీయ సెగలే ఎక్కువగా కనిపించాయి. ఉక్రెయిన్ క్రీడాకారిణి ఎలినా స్విటోలినా, బెలారస్ స్టార్ అరీనా సబలెంకా మధ్య జరిగిన ఈ మ్యాచ్ క్రీడాభిమానులను విస్మయానికి గురిచేసింది. సాధారణంగా టెన్నిస్ మ్యాచ్ ప్రారంభానికి ముందు, ముగిసిన తర్వాత ఆటగాళ్లు నెట్ వద్ద చేతులు హ్యాండ్‌షేక్ ఇవ్వడం ఆనవాయితీ. కానీ ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీఫైనల్‌లో ఈ సంప్రదాయం కనుమరుగైంది. వరల్డ్ నంబర్-1 అరీనా సబలెంకా మ్యాచ్ ప్రారంభానికి ముందు సంప్రదాయబద్ధంగా ఫొటోల కోసం సిద్ధమవ్వగా.. ఎలినా స్విటోలినా ఆమెతో కలిసి ఫొటో దిగడానికి నిరాకరించారు.ఆ తర్వాత నెట్ దగ్గరకు వచ్చినప్పటికీ.. ఇద్దరూ కనీసం కళ్లలోకి చూసుకోలేదు, షేక్ హ్యాండ్ ఇచ్చుకోలేదు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి రష్యా, బెలారస్ క్రీడాకారులతో చేతులు కలపకూడదనే ఉక్రెయిన్



ప్లేయర్ల నిర్ణయంలో భాగంగానే స్విటోలినా ఇలా చేశారు.రష్యాకు బెలారస్ మద్దతు ఇస్తున్న నేపథ్యంలో ఆ దేశ క్రీడాకారులతో చేతులు కలపడం తమ దేశ ప్రజలను అవమానించడమేనని స్విటోలినా భావిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా ఉక్రెయిన్ పక్షాన ఒక బలమైన రాజకీయ సందేశాన్ని ఇస్తున్నట్లు ఆమె గతంలోనే స్పష్టం చేశారు.కేవలం షేక్ హ్యాండ్ విషయంలోనే కాకుండా, మ్యాచ్ జరుగుతున్న సమయంలోనూ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒక ర్యాలీ సమయంలో సబలెంకా గట్టిగా అరవడంతో, అంపైర్ దానిని 'హింద్రెన్స్' (ఆటకు ఆటంకం)గా పరిగణించి పాయింట్ కట్ చేశారు. అంపైర్ నిర్ణయంపై సబలెంకా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వీడియో రివ్యూ కావాలని పట్టుబట్టి అంపైర్‌తో వాదించడంతో ఆట కాసేపు నిలిచిపోయింది. దీంతో మైదానంలో వాతావరణం మరింత వేడెక్కింది. ఇదిలా ఉండగా.. మహిళల సింగిల్స్ సెమీఫైనల్‌లో ఎలినా స్విటోలినాపై ఘనవిజయం సాధించి అరీనా సబలెంకా వరుసగా నాలుగోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. రాజకీయ ఉద్రిక్తతల మధ్య సాగిన ఈ పోరులో సబలెంకా తన దూకుడుతో అభిమానులను అలరించింది. రాడ్ లేవర్ ఎరీనాలో జరిగిన ఈ హై-వోల్టేజ్ పోరులో సబలెంకా 6-2, 6-3 తేడాతో స్విటోలినాను మట్టికరిపించింది. కేవలం 1 గంట 16 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

# మహేష్ బాబు నా ఫేవరేట్ తెలుగు హీరో

● టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు అంటే తనకు చాలా ఇష్టమని టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. ఖాళీ సమయంలో మహేష్ బాబు సినిమాలు చూస్తానని, ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడే సమయంలో తెలుగు సినిమాల గురించి సహచర ఆటగాళ్లతో బాగా చర్చిస్తానని చెప్పుకొచ్చాడు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా తనకు పిచ్చెక్కించిందని తెలిపాడు. ఈ సినిమాలోని అల్లు అర్జున్ మేనరిజమ్ తనను బాగా ఆకట్టుకుందని చెప్పాడు. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో అభిషేక్ శర్మ దుమ్మురేపుతున్నాడు. తొలి టీ20లో విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగిన అభిషేక్.. రెండో టీ20లో మాత్రం గోల్డెన్ డకౌట్ అయ్యాడు. మూడో టీ20లో మరోసారి తన విశ్వరూపం చూపించాడు. 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది 10 ఓవర్లలోనే మ్యాచ్ ముగించాడు. నాలుగో టీ20లో మరోసారి అభిషేక్ శర్మ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. దాంతో ఈ మ్యాచ్‌లో భారత్ 50 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ప్రత్యర్థి బౌలర్లకు సింహ స్వప్నంగా మారిన అభిషేక్ శర్మ.. టీమిండియాకు కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. ఎంతలా అంటే అభిషేక్‌ను ఔట్ చేస్తే మ్యాచ్ గెలిచినట్లేనని ప్రత్యర్థి కెప్టెన్లు ఫీలయ్యేంత. గతంలో విరాట్ కోహ్లీ ఈ స్టార్‌డమ్‌ను సొంతం చేసుకోగా.. అతని స్థానాన్ని అభిషేక్ శర్మ ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాడు.గత కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న అభిషేక్ శర్మ.. తెలుగు అభిమానులకు సుపరిచితమే. సినిమా, క్రికెట్ అంటే పడిచచ్చే తెలుగు ఫ్యాన్స్.. అభిషేక్ శర్మ ఫేవరేట్ తెలుగు హీరో గురించి తెలుసుకునేందుకు తెగ ఆరాటపడుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ నిర్వహించిన ఒక ఫన్ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ.. తన ఫేవరేట్ తెలుగు హీరో మహేష్ బాబు అని తెలియజేశాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు మహేష్ బాబు సినిమాల గురించి, ఆయనకు ఉన్న క్రేజ్ గురించి తన సహచర తెలుగు ఆటగాళ్లను అడిగి తెలుసు కుంటుంటానని చెప్పాడు. తాను తెలుగు సినిమా చూస్తానని, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా బాగా నచ్చిందని చెప్పాడు. ఈ సినిమాలోని అల్లు అర్జున్ మేనరిజమ్స్‌ను మైదానంలో కూడా అనుకరించాడు. అల్లు అర్జున్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్ ఇష్టమని ఓ ఇంటరాక్షన్‌లో తెలిపాడు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిపించాడు. ముఖ్యంగా నాటు నాటు పాట బాగుందని, ఎన్టీఆర్, రామ్‌చరణ్ అద్భుతమైని కొనియాడాడు. తెలుగు ప్లేయర్లు నితీష్ రెడ్డి, తిలక్ వర్మల సాయంతో తెలుగు డైలాగ్స్ నేర్చుకుంటానని చెప్పాడు. హైదరాబాద్ బిర్యానీ అంటే తనకు చాలా ఇష్టమని, రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమా షూటింగ్ చూడాలని ఉందని తెలిపాడు.

# బయటపడ్డ భారత్ బలహీనత!



స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత్ తొలి ఓటమి చవిచూసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాలతో భారత్ జోరు మీదుండడంతో క్వీన్‌స్వీప్ పక్కా అని ఫ్యాన్స్ భావించారు. కానీ, బుధవారం విశాఖపట్టణంలో జరిగిన నాలుగో మ్యాచ్‌లో 50 పరుగులు తేడాతో కివీస్ నెగ్గింది. 216 పరుగుల భారీ ఛేదనలో భారత్ 18.4 ఓవర్లలో 165 స్కోర్‌కే పరిమితమైంది. దీంతో టీమ్‌ఇండియా అభిమానుల్లో ఓ విషయంపై ఆందోళన నెలకొంది.పొట్టి ఫార్మాట్‌లో టీమ్‌ఇండియా దూసుకుపోతున్నప్పటికీ, టీ20 వరల్డ్‌కప్ ముంగిట ఓ అంశం కలవరపెడుతోంది. టీ20ల్లో ఇప్పటికే భారత్ వరుసగా 11 సిరీస్‌ల్లో విజయం సాధించి జోష్‌లో ఉంది. అయితే 210ం పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మాత్రం తడబాటుకు గురవుతోంది. జట్టులో స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ టీ20 చరిత్రలో టీమ్‌ఇండియా ఇప్పటిదాకా 210 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఒక్కసారి కూడా ఛేదించలేదు. దీంతో ఇది వరల్డ్‌కప్ ముంగిట భారత్‌కు బలహీనతే అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు.భారత్ ౨20 క్రికెట్‌లో ఇప్పటిదాకా 118 సార్లు ఛేజ్ చేసింది. అందులో 80 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఇందులో ఒక్క మ్యాచ్‌లో కూడా 210ం టార్గెట్ లేకపోవడం గమనార్హం. మరో 34 టీ20ల్లో ఓటమి పాలైంది. మిగిలిన నాలుగు మ్యాచ్‌ల ఫలితాలు తేలలేదు.వాస్తవానికి టీమ్‌ఇండియా తొలుత బ్యాటింగ్ చేసిన సందర్భాల్లో భారీ స్కోర్లు సాధించింది. ఈ సిరీస్‌లోనూ మూడో మ్యాచ్‌లో 154 పరుగుల లక్ష్యాన్ని 10 ఓవర్లలోనే అందుకొని రికార్డు సృష్టించింది. అయితే ఆ తర్వాత మ్యాచ్‌లో మాత్రం డీలా పడిపోయింది. సిరీస్‌లో జోష్‌మీదున్న భారత్ 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోవడం అభిమానులకు నిరాశ కలిగించింది. త్వరత్వరగా వికెట్లు పడడం, ఒత్తిడి పెరిగిపోవడంతో ఓటమి చవిచూసింది.ఈ నేపథ్యంలో టీ20ల్లో 210 కంటే ఎక్కువ పరుగులు సాధిస్తే భారత్‌పై విజయం ఖాయం అనే పరిస్థితి తలెత్తింది. ఇది ప్రత్యర్థులకు అవకాశంగా మారుతోంది. ఒకవేళ తొలుత బ్యాటింగ్ చేసి 201కంటే ఎక్కువ రన్స్ చేస్తే, టీమ్‌ఇండియాను ఒత్తిడిలోకి నెట్టవచ్చు అని భావించే అవకాశం ఉంది. అందుకే ఇప్పటికైనా భారీ ఛేదనలో టీమ్‌ఇండియా ఒత్తిడికి లోనవకుండా, ఎంతటి లక్ష్యాన్నైనా అందుకునేలాగా జట్టులో మార్పు రావాలని ఆశిస్తున్నారు.మరో 9 రోజుల్లో పొట్టి కప్పు టోర్నమెంట్ షురూ కానుంది. ఇది మెగా టోర్నమెంట్ కాబట్టి, ఇందులో మేటి జట్లతోనూ ఆడాల్సి ఉంటుంది. ముఖ్యంగా నాకౌట్ మ్యాచ్‌ల్లో ఇలాంటి పరిస్థితి తలెత్తితే, పట్టు వీడకుండా పోరాడాల్సిందే. లేదంటే టోర్నీ నుంచి నిష్క్రమించే ప్రమాదం ఎదురయ్యే అవకాశం ఉంది.

# సెమీ ఫైనల్స్ రేసు నుంచి 6 జట్లు ఔట్..

ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్ 2026లో మొత్తం 16 జట్లు పాల్గొన్నాయి. గ్రూప్ దశ నుంచి నాలుగు జట్లు నిష్క్రమించాయి. ఆ తర్వాత 12 జట్లు సూపర్ సిక్స్ మ్యాచ్‌లలో ఆడాయి. ఇప్పుడు, చాలా జట్లకు సూపర్ సిక్స్ దశలో ఒకే ఒక మ్యాచ్ మిగిలి ఉంది. 12 జట్లలో ఆరు జట్లు ఇప్పటికే నిష్క్రమించగా, మిగిలిన ఆరు జట్లలో నాలుగు సెమీ-ఫైనల్‌కు చేరుకుంటాయి. ఇది పాకిస్తాన్‌ను ప్రమాదకర స్థితిలో ఉంచింది.సూపర్ సిక్స్‌లలో గ్రూప్ 1లో ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఐర్లాండ్ ఉన్నాయి. ఆస్ట్రేలియా గ్రూప్‌లో తన స్థానాన్ని దాదాపుగా ఖాయం చేసుకుంది. ఐర్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాయి. శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ మధ్య స్థానం కోసం తీవ్రమైన పోరాటం కొనసాగుతోంది. సూపర్ సిక్స్‌లోని రెండవ గ్రూప్‌లో, భారతదేశం సెమీ-ఫైనల్స్‌కు దాదాపు అర్హత సాధించింది. జింబాబ్వే, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ నిష్క్రమించగా. ఇప్పుడు, రెండు స్థానాల కోసం పాకిస్తాన్, ఇంగ్లాండ్, భారతదేశం మధ్య పోటీ జరుగుతోంది. మూడు మ్యాచ్‌ల్లో మూడు విజయాల నుండి టీమిండియా ఆరు పాయింట్లను కలిగి ఉంది. నెట్ రన్ రేట్ 3.337గా ఉంది. అదే సమయంలో, పాకిస్తాన్ మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాల నుంచి నాలుగు పాయింట్లను కలిగి ఉంది. నెట్ రన్ రేట్ 1.484గా ఉంది. పాకిస్తాన్ చివరి మ్యాచ్ ఫిబ్రవరి 1న భారత్‌తో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో, పాకిస్తాన్ భారత్‌ను ఓడించడమే కాకుండా, నెట్ రన్ రేట్ పరంగా భారత్‌ను అధిగమించడానికి గణనీయమైన తేడాతో ఓడించాలి. లేకపోతే, భారత జట్టు సెమీ-ఫైనల్‌కు వెళ్లే మార్గం సులభం అవుతుంది.



# ఒప్పుకోకుంటే లేచి పోదామనుకున్నం

'మహానటి' కీర్తి సురేష్ తన చిన్ననాటి స్నేహితుడు, లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను ప్రేమ వివాహం చేసుకుని అభిమానులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తన ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని షాకింగ్ విషయాలను కీర్తి సురేష్ తాజాగా పంచుకుంది. తాము 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నామని, ఒకానొక దశలో తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోతే 'లేచిపోయి' పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పెళ్లి ఇంత వైభవంగా, అందరి సమక్షంలో జరుగుతుందని తాము అస్సలు ఊహించలేదని, కానీ చివరికి పెద్దల అంగీకారంతో గోవాలో కుటుంబ సభ్యుల మధ్య తమ వివాహం వేడుకగా జరిగిందని కీర్తి పేర్కొంది.

పెళ్లి సమయంలో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఎప్పుడూ చాలా ధైర్యంగా, దృఢంగా ఉండే ఆంటోనీ తాళి కట్టే సమయంలో తొలిసారి ఎమోషనల్ అయ్యాడని ఆమె తెలిపింది. ఆయన కళ్లలో నీళ్లు చూడటంతో తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని, 15 ఏళ్ల నిరీక్షణ కేవలం 30 సెకన్ల మంగళసూత్ర ధారణతో ఒక అందమైన బంధంగా మారిందని కీర్తి ఆనందం వ్యక్తం చేసింది. ఆ క్షణం ఒక కల నిజమైనట్లు అనిపించిందని, ఆ ఆనందంలో కన్నీళ్లు ఆగలేదని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేష్ తన వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, వరుస సినిమాలతో కెరీర్ పరంగా కూడా దూసుకుపోతోంది.



# వరుసగా సినిమాలతో ప్రభాస్ బిజీ

వరుసగా సినిమాలు పూర్తి చేయడంలో ప్రభాస్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాలైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.

# హైప్ క్రియేట్ చేసినా.. ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం

## సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్




తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్ ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మంక పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా ముందుగా ఈ చిత్రాన్ని సూపర్ హిట్ అవుతుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ వారిప్పుడు సినిమా హిట్టవ్వాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చాడు.



# యుఫోరియాతో విజయం సాధిస్తా: గుణశేఖర్

కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన యుఫోరియా సినిమాతో ముందుకు వచ్చారు. ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.

# అమ్మా నీ ఆశీర్వాదమే నా బలం

## తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్



పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ ఎక్స్ లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు. ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.

# జోర్డాన్ వెళుతున్న జూనియర్ ఎన్టీఆర్..



యంగ్ టైగర్ ఎన్టీఆర్, సంచలన డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో భారీ బడ్జెట్ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్డేట్ బయటకు వచ్చింది. సినిమా నెక్స్ట్ షెడ్యూల్ ఫిబ్రవరి 5 నుంచి జోర్డాన్ జరగబోతోందని తెలుస్తోంది. హైవోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను ఈ షెడ్యూల్ లో చిత్రీకరించబోతున్నారు. ఈ కీలక షెడ్యూల్ షూటింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను చిత్ర యూనిట్ పూర్తి చేసింది. అయితే, షూటింగ్ ప్రారంభానికి రెండు, మూడు రోజుల ముందే జూనియర్ ఎన్టీఆర్ జోర్డాన్ కు వెళుతున్నట్టు సమాచారం. ముందే వెళితే అక్కడి వాతావరణానికి అలవాటు పడవచ్చునేది తారక్ ఆలోచనగా తెలుస్తోంది. మరోవైపు ఈ సినిమాపై ఇప్పటికే పాన్ ఇండియా లెవెల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

